ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే బేబీనాయన

క్యాంపు కార్యాలయంలో ఆ చెక్కు ను ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) చేతులు మీదుగా అందజేశారు.

విశాలాంధ్ర - బొబ్బిలి : మండలం, మెట్టవలస గ్రామానికి చెందిన శ్రీ కెల్ల శంకర్రావు గారు అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే గారి దృష్టికి రావడంతో, సీఎం సహాయనిధి నుంచి రూ37 వేల ఒక వంద రూపాయలు ఆర్థిక సహాయం అందేలా కృషి చేసి, సోమవారం ఎమ్మెల్యే

పోలీసుల వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపర్చుటకే మొబిలైజేషను

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఆర్మ్డ్ రిజర్వు పోలీసులకు 14 రోజుల పాటు నిర్వహించే పునశ్చరణ తరగతులను (మొబిలైజేషన్) జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పోలీసు పరేడ్ గ్రౌండులో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - పోలీసు విధులను నిర్వహించే సమయంలో నిష్పక్ష పాతంగా, అంకిత భావం, నిజాయితీతో వ్యవహరించి, ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. విధుల్లో నైపుణ్యాన్ని సాధించేందుకు ఆర్మడ్ రిజర్వు పోలీసులకు ప్రతీ ఏడాది 14 రోజుల పాటు నిర్వహించే పున:శ్చరణ తరగతులు (మొబిలైజేషను)ను పోలీసు సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పునశ్చరణ తరగతులను ఫిబ్రవరి 10 నుండి 24 వరకు నిర్వహిస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మ్ డ్ రిజర్వు పోలీసులు ఎంతో బలమైన శక్తిగా జిల్లా పోలీసుశాఖకు వెన్నుముఖగా నిలుస్తు న్నారన్నారు. యూనిఫాం ధరించిన తరువాత ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణకే పోలీసులు పునరంకితం కావాలని పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ పిలుపు నిచ్చారు. ప్రస్తుత పరిస్థితులు,అవసరాల దృష్ట్యా ఈ మొబిలైజేషనులో ఆర్మ్ పోలీసులకి ఒత్తిడిని జయించేందుకు యోగా, వ్యక్తిత్వ వికాసాన్ని, ఆరోగ్యాన్ని, ఆర్థిక స్థితులను మెరుగుపర్చేందుకు ప్రణాళికాయుతంగా కొన్ని కార్యక్రమాలను నిర్వహిస్తా మన్నారు. వీటితోపాటు రిజర్వు పోలీసుల వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొం దించేందుకు శారీరక దారుఢ్యం పెంచేందుకు, వివిధ ఆయుధాల ఉపయోగాలను, ముఖ్యమైన బందోబస్తు విధులను ఏవిధంగా నిర్వహించాలో, ఫైరింగు ప్రాక్టీసు, బాంబు స్క్వాడ్ వనితీరు ఏవిధంగా చేపట్టాలో, మస్కట్రీ శిక్షణను, అత్యవసర పరిస్థితుల్లో సి.పి.ఆర్. ఏవిధంగా చేయాలన్న విషయాలపై ప్రత్యేకంగా మొబిలైజేషను కార్యక్రమంలో శిక్షణ అందించ నున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. అంతే కాకుండా, పోలీసుల సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాల పట్ల కూడా పోలీసు సిబ్బందికి అవగాహన కల్పిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వర రావు, ఆర్ఐలు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.శ్రీనివాస రావు, ఆర్ఎస్ఐలు బి.సూర్య నారాయణ, ఎ.రామకృష్ణ, కె.వర ప్రసాద్, టి.రామారావు, ఎస్.వి.ఆర్. పాత్రుడు, సిహెచ్.మహేష్, పలువురు ఎఆర్ఎస్ఐలు, ఎఆర్ హెచ్సీలు, ఎఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పశుగణన వేగవంతం చేయాలి

జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.వై.వి.రమణ

విశాలాంధ్ర - భోగాపురం : 21 వ అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని వేగవంతం చేసి ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలనీ మండల పశువైద్య సిబ్బందిని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.వై.వి. రమణ ఆదేశించారు. సోమవారం భోగాపురం,ముంజేరు పశువైద్య శాలలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాడి రైతులకు అందుతున్న సేవలు పై రైతులను అడిగి తెలుసు కున్నారు. దస్త్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవిలో పాడి రైతులు పశు సంరక్షణ లో తీసుకోవాల్సిన జాగ్ర త్తలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎండాకాలంలో వేడి నుండి పశువులను, గొర్రెలు, మేకలను సంరక్షించుకోవడానికి సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయ సంచాలకులు మహాపాత్రో, సిబ్బంది పాల్గొన్నారు.

భీమసింగి షుగర్స్ కార్మికులకు అండగా లోక్‌సత్తా : భీశెట్టి బాబ్జి

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు, ఉద్యోగులకు అండగా లోక్ సత్తాపార్టీ ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం పై వత్తిడి తెస్తుందని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. సోమవారం భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ వద్ద జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన పనికిమాలిన చర్యల వలన ఉద్యోగులు,కార్మికులు, రైతులు తీవ్రంగా నష్టపోయారని గడచిన ఐదు సంవత్సరాలుగా ఫ్యాక్టరీ మూతపడ్డా కార్మికులకి రావలసిన పీఎఫ్, గ్రాట్యుటీ నేటికీ చెల్లించలేదని, కూటమి ప్రభుత్వం లో జిల్లా నుండి మంత్రిగా బాధ్యత తీసుకున్న కొండపల్లి శ్రీనివాస్ కార్మికుల, ఉద్యోగుల, రైతుల సమస్యలపై దృష్టి సారించాలని, ఫ్యాక్టరీ మనుగడ పై ప్రభుత్వం తరపున మంత్రి శ్రీనివాస్ ప్రకటన చెయ్యాలని భీశెట్టి కోరారు, కార్మికులు, ఉద్యోగుల, పీఎఫ్,గ్రాట్యుటీ కోసం,ఫ్యాక్టరీ చైర్మన్ జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, సుగర్ కేన్ కమిషనర్ వి.వెంకటరావు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో కార్మికులతో కలిసి సమావేశమై భవిష్యత్తు కార్యక్రమం ప్రకటించడం జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కూడా కార్మికుల, ఉద్యోగుల, సమస్యలతో పాటుగా కర్మాగారం పరిస్థితి పై లేఖ రాయడం జరుగుతుందని భీశెట్టి అన్నారు. ఈ సమావేశంలో కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకులు ఉంగరాల శ్రీను, రౌతు కనకరాజు, విజయ్‌కుమార్, సిరికి వెంకటరావు, బంగారయ్య, సూర్యనారాయణ, వర్రి శ్రీను, పిన్నింటి కృష్ణ, దేముడు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి : ఎస్ఐ నారాయణరావు

విశాలాంధ్ర - గుర్ల : మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను విద్యార్థులు, యువత, ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా సంకల్ప రథం తో ప్రచారం చేస్తున్నామని గుర్ల ఎస్ఐ పి.నారాయణరావు తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో గుర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ హైస్కూల్ నందు "సంకల్పరథం"తో ప్రచారం చేపట్టామని ఎస్సై తెలిపారు. మాదక ద్రవ్యాల అనర్థాలను వివరిస్తూ, లఘు చిత్రాలను, వీడియోలను ప్రదర్శించి, మత్తు, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై కోరారు.మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు భవిష్యత్తు ఏ విధంగా నాశనం అవుతుంది, సరదాగా ప్రారంభించిన అలవాట్లు విద్యార్థుల భవిష్యత్తుపై ఏవిధంగా చెడు ప్రభావాన్ని చూపిస్తుంది అన్న విషయాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. చాలా వరకు మాదక ద్రవ్యాల అలవాటుకు స్నేహితుల ప్రోద్బలం, ఒత్తిడి, ఉత్సుకత వంటి కారణాలతో యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారన్నారు. మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విచక్షణ కోల్పోయి చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారు వాటిని కొనుగోలు చేసేందుకు దొంగతనాలు పాల్పడి, దురదృష్టవశాత్తు చట్టం ముందు దోషులుగా మారుతున్నారన్నారు. విద్యార్థులు విద్య పైనే దృష్టి పెట్టాలని చక్కని లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తమ సమయాన్ని వినియోగించుకోవాలని యువతకు గుర్ల ఎస్సై పి.నారాయణరావు పిలుపునిచ్చారు.

ఎంపీపీ పాఠశాల సందర్శన

విశాలాంధ్ర - తెర్లాం : మండలం లో సోమవారం కొరటం ఎంపిపి స్కూల్‌ను ఇన్స్పెక్షన్ టీంతో ఎంఇఓ జే.తీర్నాదరావు పరిశీలించారు. స్కూల్ లో విద్యార్థుల అటెండెన్స్ ను వర్క్ బుక్ కరెక్షన్ ను పరిశీలించారు. సిలబస్ ఎంతవరకు పూర్తి అయింది , విద్యార్థుల చదవడం వ్రాయడం నైపుణ్యాలను పరిశీలించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకంను, మరుగుదొడ్లు ను తాగునీటిని తనిఖీ చేసారు. ఎఫ్ ఏ3 ఆన్సర్ వాల్యూషన్ ను వర్క్ బుక్స్ ను తదితర అంశాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పథకం ను ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించాలని సూచనలు చేశారు అని ఎంఈఓ విలేకర్ల తో తెలిపారు.

అవార్డులు సాధించిన మజ్జి గౌతమి

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : యోగా ను అభ్యసించి పరిపూర్ణ మైన ఆరోగ్యాన్ని పొందాలని విజయనగరం పట్టణంలోని రెడ్ క్రాస్ యోగ శిక్షణ కేంద్రం గురువు ఆరి సుందర శివరాం పేర్కొన్నారు. ఈ కేంద్రం లో శిక్షణ పొందిన అభ్యాసకురాలు మజ్జి గౌతమి ఇటీవల బెంగళూరు లో జరిగిన జాతీయ స్థాయి యోగోత్సవ" న పోటీల్లో శిక్షకురాలు గా "వృక్ష అవార్డు" మరియు సాధనలో "ప్రతిభ అవార్డు" సాధించారు..అలాగే వారి కుమార్తెలు తానీషా , తనిస్కా లు కూడా యోగ సాధన లో నిపుణత సాధించి "ప్రతిభ అవార్డు" కైవసం చేసుకున్నారు. వీరికి రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మెన్ కె.ఆర్.డి.ప్రసాద్, సెక్రటరీ సత్యం ఆధ్వర్యంలో సోమవారం గౌతమి ని సత్కరించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు ఆరి సుందర శివరావు మాట్లాడుతూ రెడ్ క్రాస్ యోగా శిక్షణా కేంద్రం ద్వారా వందలాది మంది కి శిక్షణ ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యోగా అభ్యాసకులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాల్లో నులి పురుగుల నిర్మూలన మందు పంపిణీ

విశాలాంధ్ర - విజయనగరం కంటోన్మెంట్ : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా సోమవారం విజయనగరం ఐసిడిఎస్ పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో నులిపురుగుల నివారణ మాత్రలు అంగన్వాడి చిన్నారులకు వేయించడం అయింది. బొబ్బాది పేట, సాలిపేట అంగన్వాడి కేంద్రం లలో సూపర్వైజర్ అనురాధ సమక్షంలో ఆరోగ్య కార్యకర్త తారకేశ్వరి పిల్లలకు నులుపురుగుల నివారణ మాత్రలు వేయించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ అనురాధ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో పిల్లలకు మాత్రల పంపిణీ కార్యక్రమం జరిగింది అని తెలిపారు. ఈ మాత్రలు కాళీ కడుపుతో వేసుకోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సత్యవేణి, రత్నం ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

గడ్డి కత్తిరించే యంత్రాల వలన పాడి రైతులకు మేలు

పశు వైద్యాధికారి గాయత్రి

విశాలాంధ్ర - లక్కవరపుకోట : గడ్డి కత్తిరించే యంత్రాల వలన పాడి రైతులకు మేలు జరుగుతుందని స్థానిక పశువైద్యాధికారి కోరాడ గాయత్రి తెలిపారు. సోమవారం మార్ల పల్లి గ్రామంలో సబ్బవరపు రాము అనే రైతుకు ప్రభుత్వము మంజూరు చేసిన గడ్డి కత్తిరించే యంత్రం (చాప్ కట్టర్) 40 శాతం రాయితీతో పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రూ. 33 వేల 970 రూపాయలతో దీని విలువ ఉంటుందని అందులో రూ. 13,588 లు రాయితీ ఉంటుందని రూ. 20వేల 382 రూపాయలకు రైతు భరోసా కేంద్రాలలో యంత్రాలను దరఖాస్తు చేసుకుంటే పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ యంత్రాల వలన పశుగ్రాసం వృథా తగ్గించి పూర్తిస్థాయిలో గడ్డిని పశువులకు వేయడం వలన క్షీర వృ శాతం పెరుగుతుందన్నారు. ఈ యంత్రాల వలన పాతర గడ్డి తయారీ అవుతుందన్నారు.

గురుకులాల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

గురుకులాల కో ఆర్డినేటర్ రూపవతి

విశాలాంధ్ర - చీపురుపల్లి : గురుకుల పాఠశాలల్లో రానున్న10వ తరగతి ఫలితాలు సతశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి జరపాలని విజయనగరం మన్యం జిల్లాల గురుకుల ల సమన్వయ అధికారిని ఎస్ రూపవతి అన్నారు. సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల చీపురుపల్లి ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలోని ఏటీల్,లాబ్స్ స్టోర్ రూమ్, తదితర ప్రాంతాలను ఆమె పరిశీలించారు. కళాశాలలో చదువుకుంటున్న 10వ తరగతి ఇంటర్ విద్యార్థులతో ఆమె మాట్లాడారు. త్వరలో రాయనున్న పరీక్షలలో విద్యార్థులు సత శాతం మార్కులను సాధించాలని టెన్త్ ఇంటర్ విద్యార్థులకు ఆమె సూచించారు. నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పాఠశాలలను విద్యార్థులకు హాల్బండ్ జోల్ మాత్ర లను ఆమె చేతుల మీదుగా పంపిణీ జరిపారు. చీపురువల్లి గురుకుల పాఠశాల ఐఐటి,నిట్ లకు సెలెక్ట్ అయినందున పాఠశాలలోని మౌలిక వసతులను ఈ సందర్భంగా ఆమె పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి సహబంతి భోజనాన్ని ఆమె ఆరగించారు. పాఠశాలలోని ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి పాఠశాలలో సతశాతం ఉత్తీర్ణత శాతానికి ప్రతి ఒక్కరు కృషి జరపాలని ఆమె సూచనలు చేశారు. సమన్వయ అధికారిని సందర్శన జరిపి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఏ రాణి శ్రీ, ఉంగరాడ మెట్ట ప్రిన్సిపల్ పి శ్రీనివాసరావు, గురుకుల జిల్లా వైద్య అధికారి డాక్టర్ ప్రసాద్ సాహూ, పాఠశాల సిబ్బంది తదితరులు ఆమెకు పుష్పగుచ్చాలను అందజేసి సాదరంగా స్వాగతం పలికారు.

గుర్తుంచుకోండి నివారణ కీలకము : ఎంపీడీవో అప్పారావు

విశాలాంధ్ర - లక్కవరపుకోట : గుర్తుంచుకోండి నివారణ కీలకమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ అప్పారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు అల్ బెండ్ జోన్ డి వార్మింగు మాత్రాలను మింగించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటి నుంచి 19 సంవత్సరంలోపు పిల్లలు కిషోర్ బాలికలకు రక్తహీనత వలన నీరసం వస్తుందని పిల్లలలో ఎదుగుదల సరిగా ఉండదని నులిపురుగులు శరీరంలో ఉన్నంత సేపు పై లక్షణాలు కనిపించడం వలన ఈ రకమైనటువంటి సమస్యలు పిల్లలకు ఎదురవుతాయని వాటిని నివారించడానికి డి వార్మింగ్ మాత్రలు తప్పనిసరిగా ఆరు నెలలకు ఒకసారి వాడాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డి. ఎం. జి. ఎస్ ప్రసాద్ రావు, ఎం.ఈ. ఓసిహెచ్. కూర్మా రావు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి.అనిల్ కుమార్, ప్రధానోపాధ్యాయులు ఏ వేణుగోపాలరావు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పైడియ్య మాస్టర్ కుటుంబాన్ని పరామర్శ

విశాలాంధ్ర - రాజాం : రాజాం టౌన్ ఎస్సీ కాలనీకి చెందిన రాజాం పట్టణ మాజీ సర్పంచ్ తలచింతల పైడియ్య మాష్టర్ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుమారులు తలచింతల. శ్రీనివాసరావు, తలచింతల నటరాజ్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన రాజాం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇంచార్జి డా. తలే రాజేష్ ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, ఆశపు.సూర్యం, కంబాల సుదర్శనరావు మాష్టర్, కాలేపు శేఖర్, అల్లెన. జయ లక్ష్మి,సింబాల. రాము, దిలీప్ పట్టణ వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు హెచ్చరిస్తున్న పట్టించుకోని ఇసుక రవాణా దారులు

విశాలాంధ్ర - రాజాం : రాజాం పట్టణ పరిసర ప్రాంతాలలో ఇసుక లోడుతో వెళుతున్న వలు ట్రాక్టర్ల పై టా ర్పాన్లు కప్పకుండా ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేస్తున్నారు. ఇసుక వాహనాలు అతివేగంగా నడుపుతుండడంతో అదే సమయంలో ఇసుక ట్రాక్టర్ వెనుక ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, ఇతరుల కళ్ళల్లో ఆ ఇసుక ఎగిరి పడుతుండడంతో వారు ప్రమాదాలకు గురవు తున్నారు. అధికారులు పలుమార్లు ఇసుక రవాణా చేసేటప్పుడు టార్పాన్నులు కప్పి ఇసుక రవాణా చేసుకోవాలని హెచ్చరిస్తున్నా ఇసుక రవాణాదారులు పట్టించుకోక పోవడంతో అధికారులు వెంటనే స్పందించి టార్పానులు కప్పకుండా ఇసుక రవాణా చేసే వారిపై తగుచర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

సీతం కళాశాలలో 'ఇండస్ట్రీ అకాడమియా కనెక్ట్'పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగలో ఉన్న సీతం కళాశాలలో, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో "ఇండస్ట్రీ అకాడమియా కనెక్ట్" అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కే.ఏ. రాజు (ప్రోగ్రామ్ ఆఫీసర్, మేజిక్ బస్ ఫౌండేషన్), సీ.హెచ్. గంగాధర్ (ప్లేస్‌మెంట్ ఆఫీసర్) హాజరయ్యారు. విద్యాసంస్థలు, పరిశ్రమ నిపుణుల మధ్య సహకారాన్ని ఎలా పెంపొందించాలి, పరిశ్రమ పోకడలు, నైపుణ్య అంచనాలు, ఉద్యోగము అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వక్తలు మాట్లాడుతూ సైద్ధాంతిక పరిజ్ఞానం మరియు ఆచరణాత్మక పరిశ్రమ అనువర్తనాల మధ్య తేడాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు అర్థం చేసుకోవాలని సూచించారు. తాజా గ్రాడ్యుయేట్ల నుంచి పరిశ్రమ అంచనాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, పరిశ్రమ-సంబంధిత విద్యను మెరుగుపరిచేందుకు విద్యాసంస్థ శిక్షణా శిబిరం, పరిశ్రమ భాగస్వామ్య కార్యక్రమాలపై దృష్టి సారించాలని తెలిపారు. పరిశోధన సహకారాలు, నిధులు, ఆవిష్కరణ అవకాశాలు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు.సీతం కళాశాల డైరెక్టర్ ఎం. శశిభూషణ్ రావు మాట్లాడుతూ, గ్రూప్ డిస్కషన్స్, కేస్ స్టడీస్, నెట్‌వర్కింగ్ అపర్ట్యూనిటీస్ వంటి అనేక కార్యక్రమాల ద్వారా పరిశ్రమ సంబంధిత విద్యను అందిస్తున్నామని వివరించారు.సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా. డి.వి. రామమూర్తి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం విద్యార్థులు పరిశ్రమ అంచనాలపై అవగాహన పెంచుకోవడానికి దోహదపడుతుందని అన్నారు. పరిశ్రమకు కావాల్సిన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ హెచ్.ఓ.డి డా. యస్. వరూధిని మాట్లాడుతూ, పరిశ్రమ అవసరాలకు అను గుణంగా విద్యార్థులకు శైక్షణిక అభ్యాసం అందిస్తున్నామన్నారు. ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులు, ఉద్యోగ నియామక అవకాశాలపై విద్యార్థులకు నిరంతరం అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మహాజన్ పేర్ల సత్తెయ్యశెట్టి చిరస్మరణీయులు!

రచయిత, పాత్రికేయులు యాగంటి రవి

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : ప్రముఖ వితరణశీలి దివంగత మహాజన్ పేర్ల సత్తెయ్యశెట్టి చిరస్మరణీయులని రచయిత, పాత్రికేయుడు యాగంటి రవి కొని యాడారు. స్థానిక ఎస్ఎమ్ఆర్ విఆర్‌సి బధిర విద్యార్థుల పాఠశాల వేదికపై అధ్యక్షులు విశ్రాంత డివిఆర్ఒ టి.అప్పారావు అధ్యక్షతన జరిగిన మహాజన్ పేర్ల సత్తెయ్యశెట్టి 21వ వర్ధంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యాగంటి రవి మాట్లాడుతూ ఒకనాటి విజయనగర జమీందారులైన మహాజన్ పేర్ల రామ్మూర్తిచెట్టి సమాజానికి తోడ్పడుతూ బ్రిటిష్వారి నుండి మహాజన్ వంశపారంపర్య బిరుదును అందుకున్నారన్నారు. తర్వాతి తరంలో మహాజన్ సత్తెయ్యశెట్టి తాతతండ్రుల ప్రతిష్టను కాపాడుతూనే సమాజానికి బహువిధాల ప్రయోజనాలు చేకూర్చారన్నారు. బధిరపాఠశాల ఏర్పాటుకు ఉచితంగా విశాలమైన స్థలాన్ని అందజేసి పాఠశాల అభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. కార్యక్రమంలో కె.ఆర్. డి.ప్రసాదరావు, జి.ప్రభాకర్, పేర్లరాజగోపాల్, పేర్ల శ్రీనివాసరావు జెఅప్పలరాజు పాల్గొన్నారు. సత్తెయ్యశెట్టి కుమార్తె, ఒకవిద్యార్థి భాధ్యతను స్వీకరించి చెక్ అందజేసారు.

క్యాన్సర్‌లో అత్యధిక చికిత్సలు

విశాలాంధ్ర - గజపతినగరం : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పురస్కరించుకొని గజపతినగరంలో మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ మహేంద్ర హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆర్ఎంపీ డాక్టర్లకు సమావేశం ను లక్ష్మీ శ్రీనివాస కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ లో అత్యాధునిక చికిత్సలు, పరిశోధనలు గూర్చి ఆర్ఎంపీలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎం మృత్యుంజయరావు అంకాలజిస్ట్ మరియు డాక్టర్ టి ఉమాశంకర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ లు విచ్చేసి మాట్లాడుతూ సర్జికల్ అంకాలజీ. గైనిక్ ఆంకాలజీ. రోబో టిక్ సర్జరీ రేడియేషన్ కాలేజీ. క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలు కోసం వివరించారు. డాక్టర్ ఎస్ మహేంద్ర మాట్లాడుతూ తమ హాస్పిటల్ లో లాప్రోస్కోపిక్ అండ్ మల్టీ స్పెషాలిటీ సేవలు గ్యాస్ట్రో ఎంట్రాలజీ జనరల్ సర్జరీ గైనకాలజీ సేవల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది ఆర్ఎంపీలు. ఆర్ఎంపీల నాయకుడు ఎల్ఎస్ నాయుడు మరియు మహేంద్ర హాస్పిటల్ ఏవో పైడి నాయుడు మహాత్మా గాంధీ హాస్పిటల్ పిఆర్ఓ వీరబాబు, జి.సుమన్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు జనసేన పార్టీదే : జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జనసేన పార్టీ భవిష్యత్తులో దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తుందని ఆ పార్టీ నేత గురాన అయ్యలు స్పష్టం చేశారు. విజయనగరం నియోజక వర్గంలో కోరుకొండ గ్రామం నుండి సిరిపురపు దేముడు, నాగులపల్లి ప్రసాద్ నేతృత్వంలో 30 కుటుంబాలకు చెందిన వాళ్ళు జనసేన నేత గురాన అయ్యలు ఆధ్వర్యంలో సోమవారం వైకాపా నుండి జనసేన పార్టీలో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలతో పాటు దేశ రాజకీయాల్లో అసలుసిసలు గేమ్ ఛేంజర్ గా నిలిచారన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. జన సైనికులకు భద్రత, భరోసా జనసేన లక్ష్యమన్నారు. కల్మషం లేకుండా పార్టీ కోసం పనిచేస్తూ, పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వాన్ని స్ఫూర్తిగా తీసుకున్న జనసైనికులంతా బలంగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తల నుండి రాష్ట్రస్థాయి నాయకుల వరకూ అందరితో మమేకమై పార్టీ ని బలోపేతం చేయడానికి సమిష్టిగా పని చేద్దామన్నారు. పార్టీకి, ప్రజా ప్రయోజనాలకు సంభందించిన ఏ అంశాలైనా చర్చించడానికి జన సైనికులకు, వీర మహిళలకు, జనసేన నాయకులకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ప్రజా ప్రయోజనాల పట్ల నిబద్ధత, నిజాయితీ, ప్రజాస్వామ్యంపై గౌరవం ఉన్నటువంటి పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో చాలా అరుదన్నారు. ఆయన నాయకత్వంలో పని చేయడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు ఆదాడ మోహన్‌రావు, చిన్నికిషోర్, ఎంటి రాజేష్, పాండ్రంకి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలి : టీడీపీ మండల అధ్యక్షులు వెంకట్రావు

విశాలాంధ్ర - (విజయనగరం జిల్లా) మెంటాడ : గత ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి అభివృద్ధిని ఆమడి దూరంలోనే సమాధి చేసి ఆర్థికంగా నిస్సహాయ స్థితిని ఎదుర్కొనే సమయంలో కూటమి ప్రభుత్వం ద్వారా చంద్రబాబు విజన్ మరల రాష్ట్రాన్ని గాడిలో పెట్టారని అభివృద్ధి అంటే ఏమిటో పల్లె గ్రామాలకు సహితం అర్థమయ్యేలా పాలిస్తున్నారని ఈయన పాలనపై ఎవరైనా ప్రశ్నిస్తే ముందుగా వారు ఆత్మ విమర్శ చేసుకోవాలని టిడిపి మండల అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన పైన విధంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైసిపి ప్రభుత్వం చేసిన అప్పులను కూటమి ప్రభుత్వం వచ్చి తీరుస్తుందని డబ్బులు పంచడం తప్ప ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని నేడు కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా పల్లె గ్రామాలలో సహితం సుపరిపాలన అందిస్తుందని గర్వంగా చెబుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన పీడిక రాజన్న దొర మెంటాడ మండలంనకు ఏం చేశారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో మెంటాడ మండలానికి సుమారు 6 కోట్ల పైనే అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు కేవలం ఆరు నెలల్లోనే ప్రతి గ్రామానికి రోడ్ల సౌకర్యం ఇతరత్రా కార్యక్రమాలు చేపట్టడంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించిందని రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజలలో సంతోషాన్ని ఆనందాన్ని చూస్తుందని అన్నారు. వైసిపి పెద్దలు కేవలం తమ ఉనికిని కాపాడుకోవడం కోసం ఇతర నేతలపై ఆబండాలు వేస్తూ తాపత్రేయపడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.. స్త్రీ శిశు సంక్షేమ గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆదివారం వైసిపి చేసిన అభివృద్ధి ఏంటని వ్యాఖ్యానించారు తప్ప జగన్మోహన్ రెడ్డిని వ్యక్తిగతంగా విమర్శించలేదని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో జగన్ అభివృద్ధి చేసుంటే ప్రజలు ఎందుకు సాగనంపుతారని మంత్రి సంధ్యారాణి వాస్తవాలు మాట్లాడితే మాజీ మంత్రి రాజన్న తరవు పాటు ఎందుకని ఆయన ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని ఎనిమిది నెలల్లో టీడిపి ప్రభుత్వం అభివృద్ధి ఎక్కడ చేయాలో ఎలా చేయాలో నేర్పించిందని చెప్పారు. ఈ కార్య క్రమంలో, అరకు పార్లమెంట్ అధికారి ప్రతినిధి గొర్లె ముసలి నాయుడు, పెద్ద మేడపల్లి ఎంపీటీసీ రెడ్డి నాయుడు కొరిపిల్లి చిన్నం నాయుడు, ఎస్ కృష్ణమూర్తి, భాయి భాస్కరరావు, పల్లె సింహాద్రి టిడిపి శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ గడ్డపై కాషాయం జెండా ఎగరవేత

విశాలాంధ్ర - గజపతినగరం : ఢిల్లీ గడ్డపై 27 సంవత్సరాల తర్వాత కాషాయం ఎగురవేసి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బిజెపి పార్టీకి హృదయపూర్వక ధన్యవాదాలు అని గజపతినగరం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేటి కోటి భాస్కరరావు అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్ లో భాగంగా ఢిల్లీ అభివృద్ధి అంటే ఏమిటో చూస్తుందని అది బిజెపి వల్ల మాత్రమే సాధ్యమని అన్నారు.

శివాలయం నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణ పరిధిలో గల గొల్లపల్లి కోనేరు గట్టు పక్కన సిద్దా రామారావు గారి స్వస్థలంలో నూతనంగా నిర్మించబోతున్న శివాలయం నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు,నాయకులు,యువత హాజరయ్యారు.

రైతుల ప్రయోజనాలే ముఖ్యం : జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

తోటపల్లి కాలువ, సమీపంలోని గనుల పరిశీలన

విశాలాంధ్ర - గరివిడి : రైతుల ప్రయోజనాలే తమకు ముఖ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్పష్టం చేశారు. దేవాడ నుంచి దిగువనున్న సుమారు 28 వేల మంది రైతుల భూములకు సాగునీరు అందిస్తున్న తోటపల్లి కాలువ నుంచి నీటి లీకేజీ కి అడ్డుకట్ట వేయాలని సూచించారు. గరివిడి మండలం దేవాడ గ్రామం వద్దనున్న తోటపల్లి కాలువను, దాని ప్రక్కనే ఉన్న మాంగనీస్, ఐరెన్ ఓర్ గనులను కలెక్టర్ పరిశీలించారు. తోటపల్లి కాలువ నుంచి సాగునీరు సమీపంలోని గనుల్లోకి లీకేజ్ అవుతుండటంతో, ఇటు నీరు వృధా అవ్వడంతోపాటు, అటు మైనింగ్ కూడా అంతరాయం కలుగుతుండటంతో, కలెక్టర్ ఈ పర్యటన చేపట్టారు. కాలువ నుంచి నీరు లీకేజ్ కాకుండా తీసుకోవలసిన చర్యలపై ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. మైనింగ్ కు సంబంధించిన అంశాలను గనుల శాఖ అధికారులతో, లీజు దారులు ఆర్ బి ఎస్ ఎస్ డి అండ్ కేఎస్ దాస్ కంపెనీ యజమానులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సంబంధిత మ్యాపులను, ప్రస్తుత కాలువ వెళ్తున్న మార్గాన్ని, గుర్ల మండలం సదానంద పురం గ్రామ పరిధిలో ఉన్న గనుల లోపలి ప్రాంతాన్ని, నీటి ఊటలను, మైనింగ్ మెటీరియల్ డంప్ లను పరిశీలించారు. లీకేజ్ ను అరికట్టడానికి తీసుకోవలసిన చర్యలపై ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేవాడ నుంచి దిగువ ప్రాంతాల్లో సుమారు 28 వేలమంది ఆయుకట్టు రైతులు ఉన్నారని, వారందరికీ సాగునీటిని సక్రమంగా అందించాల్సిన బాధ్యత తమపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనినీ దృష్టిలో పెట్టుకొని నీటి లీకేజ్ జరగకుండా, గనుల్లోకి నీరు వెళ్లకుండా సుమారు 100 మీటర్ల వరకు కాలువలో కాంక్రీట్ ఫ్లోరింగ్, ప్రక్క గోడలను నిర్మించాలని కలెక్టర్ సూచించారు. ఈ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి, ఖరీఫ్ కు నిరందించడానికి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి కాలువ మార్గాన్ని కొద్దిగా మార్పు చేయాలని, మైనింగ్ కు లీజుకు ఇచ్చిన స్థలంలోనే, 80 అడుగుల కాలువ తవ్వాలని, అక్కడి కాలువ ఒడ్డు నుంచి గనుల వరకు వంద అడుగుల స్థలాన్ని విడిచి పెట్టాలని సూచించారు. ఈ మేరకు ఇరిగేషన్, మైనింగ్ అధికారులు కలిసి చర్చించి ప్రతిపాదనలు రెండు రోజుల్లో సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పటికే ప్రభుత్వం నుంచి మైనింగ్ కు అనుమతి పొందిన గని యజమానులు కూడా నష్టపోకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో చీపురుపల్లి ఆర్డీవో సత్యవాణి, ఇరిగేషన్ ఎస్ సి స్వర్ణకుమార్, మైనింగ్ డిడి సి.మోహన్రావు, రెండు మండలాల తాసిల్దార్లు సీహెచ్ బంగార్రాజు, ఆదిలక్ష్మి, ఇరిగేషన్ డిఈలు, రెవెన్యూ, సర్వే అధికారులు, సిబ్బంది, గనుల లీజ్ దారులు పాల్గొన్నారు.

అందరినీ ఆప్యాయంగా చూడడమే కోళ్ల దంపతులకు తెలుసు

-వర్గాలపేరుతో వారిపై బురద జల్లడం దారుణం
- జామి ఎల్లారమ్మ జాతరపై అవాస్తవాలు ప్రచారం
- మండల టీడీపీ ప్రధానకార్యదర్శి వర్రిరమణ

అమ్మవారి జాతరపై అవాస్తవాలు ప్రచారం

విశాలాంధ్ర - జామి : నియోజక వర్గంలోని ప్రజలను తమ సొంత మనుషుల్లా చూడడం, అందరినీ ఆప్యాయంగా చూడడమే ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారికి, ఆమె భర్త రాంప్రసాద్‌లకు తెలుసని, వర్గాల పేరుతో వివక్షత చూపడం వారికి తెలియదని మండల టీడీపీ నేతలు తెలిపారు. సోమవారం జామిలోని శ్రీవెంకటేశ్వర కళ్యాణమండపంలో మండల పార్టీ ప్రధానకార్యదర్శి వర్రిరమణ ఆధ్వర్యంలో పలు గ్రామాలకు చెందిన నేతలంతా కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ పార్టీలోని నేతలు, కార్యకర్తలు అందరూ ఐక్యమత్యంగా ఉన్నారని, ఎన్నికలు తరువాత గ్రూపులు అనేవి లేవని అన్నారు. ఒకరిద్దరు ఉన్నా త్వరలోనే వారు కూడా వాస్తవాలను తెలుసుకుంటారని భావిస్తున్నామన్నారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి, ప్రధానంగా తన పరిదిలోని జామి మండలానికి లలితమ్మ ఎంతగానో ఉపయోగ పడ్డారన్నారు. గ్రామాలలో సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కారించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. నేతలను అందదరినీ సమాన దృష్టితో చూస్తున్నారని, కానీ కొందరు ఆమెపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఆమె ఏనాడూ గొంపకృష్ణ వర్గం, లలితమ్మ వర్గం అనే వివక్షత చూపలేదని అందరూ మనవాళ్ళే అని భావిస్తున్నారన్నారు. ఎవరికి ఏ సహాయం కావాల్సి వచ్చినా నేరుగా అందరూ వెళ్ళి కలుస్తున్నారని, ఇది అందరికీ తెలిసిందేకధా అని అన్నారు. జామి గ్రామంలో విద్యుత్ స్తంబాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లను మంజూరు చేయనున్నారని తెలిపారు. ఉత్తరాంధ్రలో అతిపెద్ద పండగలలో ఒకటైన జామి ఎల్లారమ్మ తల్లి జాతరను ఈ ఏడాది కమిటీ లేకపోవడంతో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించాల్సి ఉందని, అయితే అతిపెద్ద పండగ కావడంతోపాటు ప్రాచుర్యం ఉన్న పండగ కావడంతో జామిలోని పెద్దలను కలుపుకుని పండగను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారని, దీనిని కొందరు తప్పుడుగా ప్రచారం చేస్తున్నారని వివరణ ఇచ్చారు. వైసీపీకి అనుకూలంగా చెప్పారని బురద జల్లడం మంచి విదానం కాదన్నారు. ఎన్నికలలో వైసీపీ నేతలు ఎమ్మెల్యేకు సహాయం చేసారని ప్రచారం చేయడం కేవలం కక్ష్య పూరితంగా ఆరోపణలు చేస్తున్నారని తెలు స్తోందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కొప్పుల వెలమకార్పోరేషన్ డైరక్టర్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి, మండల తెలుగుయువత అధ్యక్షుడు శంకర్, టీడీపీ నేతలు గొర్లె ఎర్నాయుడు, గనివాడ ఎర్నాయుడు, లాయర్ అప్పారావు, రాయవరపు శ్రీను, కొత్తలి రాధాకృష్ణ, బాలాజీ, దండు నాయుడు, కొటాన దేముడు, రామకృష్ణ, కొత్తలిశ్రీను పాల్గొన్నారు.

రైతులు భూ ఆధార్ నెంబర్ చేయించుకోవాలి

వ్యవసాయశాఖ ఏవో కిరణ్‌కుమార్

విశాలాంధ్ర - జామి : కేంద్ర ప్రభుత్వం నూతనంగా భూఆధార్ నెంబర్ విదానాన్ని అమలుల్లోకి తీసుకురావడం జరిగిందని, ఈమేరకు ప్రతీ రైతు వత్పనిసరిగా భూఆధార్ నెంబర్ తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి పి.కిరణ్‌కుమార్ తెలిపారు. ఈమేరకు ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రైతులు 1బి కలిగి ఉండి, ప్రధానమంత్రి సమ్మాన్ నిధి ద్వారా సొమ్ము అందుతున్న రైతులు ముందుగా ఈ భూఆధార్ నెంబర్ చేయించుకోవాలన్నారు. దేశంలో ఎక్కడ భూమి వున్నా ఎన్నిచోట్ల ఉన్నా ఒకే నెంబర్ ద్వారా భూమి అంతా నమోదు అవు తుందన్నారు. మొత్తం ఒక రైతుకు ఉన్న భూమి ఒకే నెంబర్‌కు చేర్చడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈభూఆధార్ నెంబర్ చేయించు కోవడానికి తక్కువ సమయం ఉందని రైతులు వేగంగా నమోదు చేసుకోవాలని కోరారు.

10వ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు పరిశీలన

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని సోంపురం, వేపాడ జిల్లా పరిషత్ హై స్కూల్లో జరుగుతున్న 10వ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను మండల విద్యాశాఖాధికారులు పి.బాల భాస్కరరావు, ఎన్ నాగభూషణంలు సోమవారం పరిశీలించారు. సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పి బాల భాస్కరరావు సందర్శించి పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి ప్రీ ఫైనల్ పరీక్ష పరిశీలించి పరీక్షల్లో అనుసరించాల్సిన మెలికవులపై సూచనలు సలహాలు అందించారు.అలాగే వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేపాడ మండల విద్యాధికారి ఎన్ నాగభూషణ రావు సందర్శించి 10వ తరగతి ప్రీ ఫైనల్ ఎగ్జామినేషన్ తెలుగు పరీక్షను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిపిపి రాజు, ఎస్ఎస్ వల్లి, సిఆర్పిలు పాల్గొన్నారు.

11 నుంచి సోషల్ ఆడిట్

ఎంపీడీవో శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రాజాం : రాజాం మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలలో జరిగిన గ్రామీణ ఉపాధి పనుల సోషల్ ఆడిట్ ఈ నెల 11 నుంచి 22 వరకు జరుగుతుందని ఎంపిడిఓ వావిలపల్లి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ బృందం సభ్యులతో కన్వర్జెన్స్ శాఖల వారితో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం అల్ జరిగినది. 1351 పనులకు రూ.14.53 కోట్ల మేరకు ఖర్చయిందని, వాటితో వివిధ పనులు చేపట్టడం జరిగిందన్నారు. వాటిపై సోషల్ ఆడిట్ జరుగుతుందని తెలిపారు. సమావేశంలో ఏపీవో సాయిరాం, ఎస్ఆర్పి మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

అనధికార మద్యం సీసాలతో మహిళ అరెస్ట్

విశాలాంధ్ర - భోగాపురం : అనధికార మద్యం దుకాణాలపై దాడుల్లో భాగంగా మండలంలో తుడెం గ్రామానికి చెందిన మహిళను 10 మద్యం (180 ఎంఎల్ పరిమాణం) బాటిల్స్ తో అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని ఎక్సైజ్ఇన్స్పెక్టర్ వి రవికుమార్ తెలిపారు. అనధికార మద్యం దుకాణాలకు సంబంధించి వేలం పాటలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా అనధికారి మద్యం దుకాణాలు నిర్వహించడం, ప్రోత్సహించడం చేయకూడదని కోరారు. అనధికారి మద్యం దుకాణాలు యొక్క సమాచారాన్ని భోగాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కు తెలపాలని తెలిపారు.ఈ దాడుల్లో ఎస్సై చంద్రమోహన్,హెచ్‌సి ప్రతాప్, సూర్యనారాయణ శిరీషలు పాల్గొన్నారు.

ముఖ్య వ్యక్తుల భద్రతలో అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా పోలీసుశాఖలో పని చేస్తూ, ముఖ్య వ్యక్తుల భద్రత విధులు నిర్వహించే (పి.ఎస్.ఓ)ల వృత్తి నైపుణ్యాన్నిమెరుగుపర్చేందుకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - ముఖ్య వ్యక్తుల భద్రత విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇతర పోలీసు విధుల నిర్వహించడం కంటే ముఖ్య వ్యక్తుల భద్రతవిధులు నిర్వహించుట విభిన్నమైనదని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ భద్రత విధుల నిర్వహణను మరింత మెరుగ్గా, నిర్వహించేందుకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది శారీరక దారుఢ్యంను మెరుగుపర్చడంతో పాటు, ఫైరింగు ప్రాక్టీసు కూడా చేపట్టామన్నారు. ఈ శిక్షణలోను, ఫైరింగులోను ప్రతిభ కనబర్చిన పోలీసు కానిస్టేబుళ్ళు (1) కే.త్రినాధరావు (2) ఎ.దుర్గాప్రసాద్ (3) వి.శ్రీనివాసరావు (4) ఎ.పైడిరాజు (5) షేక్ మెహరాజ్ లను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, ఆర్ఎస్ఐ సెక్యూరిటీ టి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల మద్యం దుకాణాలు వాయిదా వేయడం ఎంతవరకు సబబు..?

విశాలాంధ్ర - గజపతినగరం : కల్లుగీత వృత్తి దారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పురం అప్పారావు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గ్రంథాలయ ఆవరణలో సమావేశం ఏర్పాటులో విలేకరులతో మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం జనవరి 27న గీత కార్మికులకు మద్యం షాపులను 10 శాతం రాయితీతో కేటాయించి ఫిబ్రవరి 5 వరకు అప్లికేషన్స్ స్వీకరించి ఏడవ తేదీన లాటరీ పద్ధతిలో తీయబడినని ప్రకటించిన సంగతి విధితమే అని రాష్ట్రవ్యాప్తంగా కేటాయించిన 335 మద్యం దుకాణాలకు 85 దుకాణాలకు ఒక్క అప్లికేషన్ కూడా లేకపోవడం వల్ల మూడు రోజులు పొడిగించి 10వ తేదీ వరకు పొడిగించారని అయితే దీనిని జిల్లా కల్లుగీత ఉత్తిదారుల సంఘం తీవ్రంగా ఖండిస్తుందని డిమాండ్ చేశారు. అనంతరం ఈనెల 7వ తేదీన లాటరీ తీసి షాపులు అప్పగించడం జరుగుతుందని అని చెప్పినప్పటికీ ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ కారణంగా మరల తొమ్మిదవ తేదీన ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత షాపులు ఇవ్వడం జరుగుతుందని అనడం చాలా దుర్మార్గమని అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ కొలుసు కోటారావు. బొండపల్లి మండల అధ్యక్షులు కొలుసు సురప్పడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మొదటి రోజు శ్రీపరిదేశీమాంబ తీర్థ మహోత్సవం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని చినగుడిపాల గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ పరిదేశీ మాంబ తీర్థ మహోత్సవం మొదటిరోజు సోమ వారం ఘనంగా జరిగింది. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం వరకు గ్రామస్తులు అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో పాటు, మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే మధ్యాహ్నం నాలుగు గంటల నుండి అమ్మవారి ఆలయం సమీపంలో గ్రామానికి చెందిన పరదేశిమాంబ మహిళా కోలాటం ట్రూపు వారి ఏర్పాటుచేసిన కోలాటం అందర్నీ ఆకట్టుకుంది.అలాగే రాత్రి 8 గంటల నుండి శంకర్ మ్యాట్రిక్స్ విశాఖపట్నం వారిచే ఏర్పాటుచేసిన డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం యువతను ఉత్సాహపరుస్తూ కేరింతల కొట్టించింది. అలాగే మంగళవారం మధ్యాహ్నం 4 గంటల నుండి ఎడ్ల పరుగు ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరై ఎడ్ల పరుగు ప్రదర్శన తిలకించాలని గ్రామ సర్పంచు భోజంకి రామునాయుడు గ్రామ పెద్దలు తెలిపారు.

అన్నా క్యాంటీన్ల ఔన్నత్యాన్ని మరింత పెంపొందించాలి

కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ల ఔన్నత్యాన్ని మరింత పెంపొందించే దిశగా సిబ్బంది కృషి చేయాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నా క్యాంటీన్లను పరిశుభ్ర వాతావరణంలో ఉండే విధంగా అనునిత్యం పర్యవేక్షించాలని చెప్పారు. ఆహార పదార్థాలు శుచి శుభ్రంగా, వేడిగా ఉన్నాయా లేదో గమనించాలని అన్నారు. ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ప్రజాస్పందనను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. సచివాలయాల పరిధిలో రహదారులకు గుంతలు లేకుండా వెను వెంటనే పూడ్చివేయాలని తెలిపారు. ఎక్కడా గుంతలు లేకుండా చూడాలని చెప్పారు. రహదారుల పాక్షిక మరమ్మతులను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కార్యదర్శులు స్థానికంగా నివాసం ఉండాలని తెలిపారు. అలాగే తాగునీటిని వృధా చేయకుండా ఆన్ ఆఫ్ స్విచాలను బిగించాలని చెప్పారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ఫిట్టర్లు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి 15 రోజులకోసారి వాటర్ ట్యాంకులను పరిశుభ్రపరచాలని చెప్పారు. అనంతరం హౌసింగ్ పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ అంశాలను పరిగణ నలోకి తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి గృహాలు మంజూరయ్యే విధంగా చూడాలని చెప్పారు. ఈ సమావేశంలో డిఏలు శ్రీనివాసరావు, ప్రసాద్, గృహ నిర్మాణ సంస్థ డి ఈ రంగారావు పాల్గొన్నారు.

పనులను అడ్డుకున్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - భోగాపురం : టిడిపి, జనసేన నాయకుల మధ్య వివాదాలు మరొక్కసారి రోడ్డుకెక్కాయి. మండలంలోని రావాడ పంచాయతీ గొల్లపేట ప్రహరీ గోడ నిర్మాణ పనులను తెలుగుదేశం నాయకులు సోమ వారం అడ్డుకున్నారు. ఎమ్మెల్యే గెలుపు కోసం తాము కూడా కష్టపడ్డామని, గ్రామంలో ప్రచారం నిర్వహించి అందరితో ఓట్లు వేయించాము. కానీ మాకు విలువ లేకుండా, గ్రామంలో జరుగుతున్న పనులు విషయం కూడా చెప్పకుండా జనసేన పార్టీ నాయకులకు పనులు కేటాయించడం దారుణమని టిడిపి కార్యకర్తలు అంటున్నారు. గ్రామంలో ఉన్న తమకు కనీసం చెప్పకుండా జనసేన పార్టీ నాయకులు పనులు చేస్తుండడంతో అడ్డుకున్నట్లు తెదేపాకు చెందిన నాయకులు అమనాపు నారాయణరావు, అమనాప శ్రీనివాసరావు, పట్నాన అప్పల నాయుడు, బండారు సన్యాసిరావు, బండారు అప్పారావు, కనకల రామకృష్ణ తదితరులు తెలిపారు. ఆదివారం పనులు చేస్తుండటంతో సాయంత్రం అడ్డుకోవడంతో దీనిపై మాట్లాడుతామని చెప్పిన జనసేన నాయకులు మళ్లీ సోమవారం ఉదయం పనులు ప్రారంభించడంతో అడ్డుకున్నామని తెలిపారు. పాఠశాల కమిటీ చైర్మన్ ఉన్నప్పటికీ ఆయనకు కూడా కనీసం చెప్పలేదని అన్నారు. గతంలో ఉన్న ప్రహరీ గోడకి అనుకొని కాకుండా ఏకంగా రోడ్డుపైకి ప్రహరీ గోడ నిర్మిస్తూ ఉండడంతో రాకపోకలు కూడా తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని వీరు అంటున్నారు. నాయకులు కూర్చుని ఈ పనులు ఎవరు చేయాలనే దానిపై నిర్ణయించాకే పనులు ప్రారంభించాలని, అంతవరకు పనులు అడ్డుకుని తీరుతామని తెలిపారు .

వైభవంగా శ్రీ ఉమా రామలింగేశ్వర పంచాయతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - భోగాపురం : మండలంలోని నందిగం పంచాయతీ ఆవాల నందిగం గ్రామంలో శ్రీ ఉమా రామలింగేశ్వర పంచాయతన దేవాలయం ప్రతిష్ట కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఆలయం ఎంతో పురాతనమైనది కావడంతో శిథిలావస్థకు చేరుకుంది. దీంతో గత ప్రభుత్వం కొంత నిధులు కేటాయించగా పంచాయతీ పరిధిలోని గ్రామస్తులు కలిపి కొంత సొమ్ము వేసుకుని ఆలయాన్ని అందంగా నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా ఈ నెల 07 దశమి తిథి నుండి 10 త్రయోదశి తిథి వరకు ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. బొడ్డవలస గ్రామానికి చెందిన రాళ్ళపల్లి సంతోష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మధ్య ప్రత్యేక పూజలు చేసి ఆలయ ప్రతిష్ట కావించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికే చెందిన చిన్నారులు పెద్దలు వేసిన కోలాటం ఎంతగానో ఆకట్టుకుంది.

విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ఎం డిఓ అర్ రాంబాబు, ఎంఈఓ జే.తీర్ణాదరావు, హెల్త్ డిపార్ట్మెంట్ నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు, నులిపురుగుల నిర్మూలన మాత్ర ఆల్బెండజోల్ ను 1-5 సం" వయస్సు గల అందరూ పిల్లలకు ఇస్తారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు పాటించాల్సిన విధులు ను వివరించారు. పిల్లలకు మాత్రను ఇచ్చి ఇంటికి పంపకూడదు అని అదే సిబ్బంది వేయాలని, మాత్రను చెంచాతో వేయాలి అని, వలు అంశాలను సూచించారు. అల్బెండజోల్ మాత్ర అవ్వడం లో ముఖ్యమైన సూచనలు అనారోగ్యంగా ఉన్న లేదా ఇతర మందులు వాడుతున్న పిల్లలు, కిశోర్ బాలలకు అల్బెండ జోల్ మాత్ర ఇవ్వ కూడదు, వారికి నయం అయిన తరువాత మాత్ర ఇవ్వబడుతుంది అని సూచించారు. ఒకవేళ మాత్ర పిల్లల గొంతులో ఇరుక్కుంటే, వారిని ఒడిలో బోర్ల పడుకోబెట్టి మాత్ర బయటకు వచ్చేంత వరకు వీపుపై తట్టాలి అని , అత్యవసర వైద్య సహాయం కొరకు 104 తో ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలి ను అంబులెన్స్ సేవల కోసం 108 తో ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలి అని వివరించారు. ఈ కార్యక్రమం లో ఎండిఓ అర్.రాంబాబు, ఎంఈఓ జే. తిర్ణాదరావు, హెల్త్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వేపాడ : మండల కేంద్రమైన వేపాడ జిల్లా పరిషత్ హై స్కూల్ లో గల విద్యార్థులకు సోమవారం డీ-వార్మింగ్ మాత్రలను పంపిణీ చేశారు.ఈ డి-వార్మింగ్ డే మాత్రలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ సూర్య నారాయణ విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు డి వార్మింగ్ మాత్రలు వేసుకోవడం వలన ఆరోగ్యపరమైన సమస్యలు తగ్గుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పిహెచ్సి వైద్యాధికారిని ఏ.ధరణి, మండల విద్యాశాఖ అధికారులు ఏన్.నాగభూషణ రావు, పి.బాల భాస్కరరావు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎస్ వల్లి,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

దత్తిరాజేరు : జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు మెడికల్ ఆఫీసర్ ఆనంద్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ వైవీ రాజేంద్రప్రసాద్ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మాత్రలు వేసుకోవడం వలన పిల్లల్లో ఉన్న నులిపురుగులు నశించి పిల్లలకు రక్తహీనత లేకుండా కాపాడుతుందని తెలియజేసారు. అందులో భాగంగా కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యా ధికారులు పి ప్రవంతి, కె రఘు అంగన్వాడీ సెంటర్, పాఠశాలలోను ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో శివాజీ, హెల్త్ ఎడ్యుకేటర్ డివి గిరిబాబు, సిహెచ్ ఓలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మెరకముడిదాం : మండలంలో పి.హెచ్.సి పరిధిలో కేజీబీవీ, జడ్పీహెచ్ఎస్ స్కూల్లు అంగ న్వాడిలను సందర్శన స్పెషలాఫీసర్ టి.వెంకటే శ్వరరావు, ఎంపీడీవో డి వార్మింగ్ డే కార్యక్రమం ను అల్బెండజోల్ మాత్రలు (డోస్ - 400 ఎంజి) నిర్వహణను పరిశీలించారు. మెరకముడిదాం పీ హెచ్ సి పరిధిలో మొత్తం - 3061 మందికి గాను 2988 (97%) మంది బాల బాలికలు అందరికి డి వర్మింగ్‌ను ఎం.పి.డి.ఓ, ఎం.ఈ.ఓ, డా. వూజ, సి హెచ్.ఓ, ఈఓ.పెడ్, ఐ.సి.డి.ఎస్. పర్యవేక్షణలో నిర్వహించడ మైనది.ఈ కార్యక్రమము లో అల్బెండజోల్ మాత్రలు అన్ని అంగన్వాడీ కేంద్రాలు స్కూల్స్ (ప్రభుత్వ, ప్రైవేట్) కళాశాలలలో ఇవ్వడ మైనది. ఎం ఎల్ పి హెచ్ ఎస్ , ఏఎన్ఎంఎస్ అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అజిత్ బాబు బాల బాలికలు అందరికి ఈ రోజున హెండ్ వాష్ పై అవగాహన కల్పించి, సీజనల్ వ్యాధులు రాకుండా కాచి చల్లార్చిన నీటిని త్రాగమని అవగాహన కల్పించినారు.

వంగర : డీ వార్మింగ్ డే సందర్భంగా సోమవారం నాడు మండలంలో నులి పురు గుల నివారణ మాత్రలను అంగన్వాడీ సెంటర్లు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీల్లో పిల్లలు, విద్యార్థులుచే ఆల్ బెండోజోల్ మాత్రలను వంగర హెల్త్ సిబ్బంది మింగించారు. 1 నుంచి 5 ఏళ్ల అంగన్వాడీ పిల్లలున్న 69 అంగన్వాడీ సెంటర్లు, జిల్లాలో గల 27 మండలాల్లో నున్నటువంటి 24099 అంగన్వాడీ సెంటర్లలో మొత్తం 81529 మంది పిల్లలు న్నారు.వీరందరికీ నులి పురుగులనివారణ మాత్రలను మింగించినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. జిల్లాలో ప్రభుత్వ స్కూల్స్ 1తరగతి నుంచి10 క్లాస్ వరకూ ప్రభుత్వ పాఠశాలలు 1796 ఉండగా, 435 ,ప్రైవేట్ పాఠశాలుండగా, ఇందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, యూపి, మండల పరిషత్ పాఠశాలల్లో మొత్తం 2,24 051మంది విద్యార్థులకు ఆల్బెండో జో ల్ మాత్రలు మింగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి, ఎంపిడిఓ త్రినాథరావు, వంగర హై స్కూల్ హెచ్ ఎం రమణమ్మ, ఈఓ పీఆర్డి కే.రామారావు తదితర మండల అధికారులు,హెల్త్ సిబ్బంది ఏఎన్ ఎంలు,హెల్త్ అసిస్టెంట్లు, ఆశాలు, తదితరులు పాల్గొని, హెల్త్ సిబ్బంది వీరందరిచే నాలు నివారణ ట్యాబ్ లెట్లు వేయించారు.

మెంటాడ : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా వైద్య శాఖ ఆదేశాల మేరకు మండలంలో మెంటాడ హైస్కూల్ లో పి.హెచ్.సి డాక్టర్ లోకప్రియ ఆల్బండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. 1-19 సంవత్సరాల విద్యార్థులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జి.టి.పేట హైస్కూల్ లో కె.కల్పన మాట్లాడుతూ పోషక ఆహారం లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారని శారీరకంగా, మానసికంగా ఎదుగుదల లోపాలు కలిగి ఉంటారని అందు నిమిత్తం ఈ మాత్రలు తీసుకోవడం ద్వారా వాటిని అధిగమించవచ్చని తెలిపారు. విద్యార్థులకు చక్కటి అవగాహన కల్పించారు. ఒకవేళ ఈరోజు ఎవరైనా మాత్రలు తీసుకోకపోతే మరల ఫిబ్రవరి 17న మాత్రలు పంపిణీ కార్యక్రమం ఉందని తెలిపారు.మెంటాడ మండలం చల్లపేట పి.హెచ్.సి పరిదిలో 96శాతం పంపిణీ జరిగింది అని డాక్టర్ తెలియజేశారు. కార్యక్రమంలో యం.పి.డి.ఓ భానుమూర్తి ఇ.ఓ.పి.ఆర్.డి ప్రమీల పంచాయతీ కార్యదర్శి జి.కృష్ణ యం.ఇ.ఓ-2 శివాజీ వర్మ ఏం.యన్.యమ్ సంతోషి, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వాలంటీర్లు పాల్గొన్నారు.

నేరస్తులను గుర్తుంచుటకు సీసీ కెమెరాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు పట్టణంలోని తోట పాలెం , వైయస్సార్ కాలనీ వద్ద కొంతమంది దాతలు సహాయంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఒకటో పట్టణ సిఐ శ్రీనివాస్ తెలిపారు. తోటపాలెం వైయస్సార్ కాలనీ నుండి ప్రదీప్ నగర్ లోని ఎస్బిఐ బ్రాంచ్ వరకు సుమారు 14 కెమెరాలను ఇన్స్టాల్ చేయడం జరిగిందన్నారు. కెమెరాలు పగటిపూట రాత్రిపూట, అత్యాధునిక టెక్నాలజీతో పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేయ బడిందన్నారు. మిగతా చోట్ల కూడా దాతలు సహాయంతో పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కెమెరాలు వలన నేరస్తులపై నిఘా ఉంచడంతోపాటు, ఏదైనా నేరం జరిగిన వెంటనే ఎవరు చేశారు, ఎంతమంది నేరంలో పాల్గొన్నారు వంటి విషయాలు తెలుసుకోవచ్చు అన్నారు.

ఖాదర్ బాబా దర్గాను దర్శించుకున్న జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను, ఎమ్మెల్యే బేబీ నాయినా, కోళ్ల, ఇతర ప్రముఖులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : హుజూర్ హజరత్ సయ్యద్ ఖాదర్ వలీ బాబా వారి 66 వ ఉరుసు మహోత్సవంలో భాగంగా జిల్లాకు చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ను సందర్శించి తమ భక్తి భావనను చాటుకున్నారు. ఉరుసు ప్రారంభం రోజున రాష్ట్ర ఎంఎస్ఎంఈ, పేదరిక నిర్మూలనా సంస్థ, ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రావు సాయంత్రం బాబామెట్టలోని ఖాదర్ బాబా దర్గా, దర్బార్ ను సందర్శించారు. ఆది, సోమవారాల్లో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస్ రావు(చిన్న శ్రీను) ఎమ్మెల్యేలు కోళ్ల లలిత కుమారి, బొబ్బిలి రాజా బేబీ నాయినా, రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ డివిజీ శంకర్ రావు, జనసేన యువ నాయకులు అవనాపు విక్రమ్, గురానా అయ్యలు, లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు బీసెట్టి బాబ్జీ, డీఎస్పీ చక్రవర్తి, చీపురుపల్లి వైసిపి నేత వలిరెడ్డి శ్రీను, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ కాళ్ళ గౌరీశంకర్ తదితరులు ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్నారు. వీరికి చీమలపాడు దర్గా సూఫీ పీఠాధిపతి సజ్జదా నషీన్ మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్, విజయనగరం దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లి డాక్టర్ మొహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబు దర్బార్ సంప్రదాయం ప్రకారం మేళ తాళాలతో, ఫకీరు కవ్వాలీ నడుమ సాదర స్వాగతం పలికారు. ఖాదర్ బాబా దర్శనం అనంతరం భారీ లంగర్ ఖానాలో ఏర్పాటు చేసిన అన్న సమారాధనను ఉత్సవాలకు విచ్చేసిన అతిథులు తమ చేతుల మీదుగా ప్రారంభించి, భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. సోమవారం నిర్వహించిన కుల్, సలాంతో జాతీయ సమైక్యతను చాటే హజరత్ ఖాదర్ బాబా వారి 66 వ ఉరుసు సుగంధ మహోత్సవాలు ముగిశాయి.

సత్య డిగ్రీ పీజీ కళాశాలలో పూల్ క్యాంపస్ డ్రైవ్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ పీజీ కళాశాలలో ఈనెల 14న యోకోహామ టైర్స్, పే టి ఎం, రక్షిత్ గ్రూపు ఆఫ్ ఫార్మా కంపెనీల తో పూల్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సత్య విద్యా సంస్థల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు తెలిపారు సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, ఎన్ సి సి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్య వేణి, లెఫ్టినెంట్ ఎం ఉదయ్ కిరణ్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బి. సూరపు నాయుడు లు జాబ్ డ్రైవ్ కు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేసారు. ఈ సందర్భంగా మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూయోకోహామా టైర్స్ కు ప్రొడక్షన్ విభాగం లో 18 నుంచి 25 సంవత్సరాల లోపు అభ్యర్థులు అనగా 2021 నుంచి 25 విద్యా సంవత్సరాలలో డిప్లొమా, ఐ టి ఐ, బి ఎస్ సి, బి కామ్, బి ఎ పాసయిన అమ్మాయిలు మాత్రమే అర్హులని. జీతం సంవత్సరానికి 2 నుంచి 2.2 లక్షలు ఉంటుందన్నారు. పే టి ఎం లో మార్కెటింగ్ విభాగం లో విశాఖపట్నం లో ఉద్యోగాల కొరకు విద్యార్హత 10 వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పాసయిన 25 సంవత్సరముల లోపు అబ్బాయిలు అర్హులని. జీతం 1.7 నుంచి 2.2 లక్షలు సంవత్సరానికి. ఉంటుందన్నారు. రక్షిత్ గ్రూపు ఆఫ్ ఫార్మా కంపెనీ కి ప్రొడక్షన్, ట్రైనీ కెమిస్ట్, క్వాలిటీ కంట్రోల్ మరియు క్వాలిటీ అనలిస్ట్ విభాగాలలో పరవాడ, విశాఖపట్నం లో ఉద్యోగాల కొరకు ఇంటర్ లేదా టెన్త్ పాస్ కానీ ఫైల్ అయిన కానీ, బి ఎస్ సి కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ పాసయిన, ఎం ఎస్ సి ఆర్గానిక్ కెమిస్ట్రీ , ఎనలైటికల్ కెమిస్ట్రీ పాసయిన వారు మరియు బి ఫార్మసీ మరియు ఎం ఫార్మసీ పాసైన 18-25 సంవత్సరాల అబ్బాయి లు మాత్రమే అర్హులన్నారు. జీతం టెన్త్, ఇంటర్ ,1.4 లక్షలు, డిగ్రీ వాళ్లకు 1.5 లక్షలు, ఎం ఎస్ సి మరియు ఫార్మసీ వాళ్లకు వాళ్లకు 1.62లక్షలు సంవత్సరానికి ఇవ్వబడునన్నారు.కావున అర్హత ఉన్న అభ్యర్థులు ఈనెల 14న ఉదయం 9 గంటల కు సత్య డిగ్రీ %డ% పీజీ కళాశాల, తోట పాలెం, ఆర్ టి సి కాంప్లెక్స్ దగ్గర, విజయనగరం కు మీ యొక్క రెజ్యూమ్, మీ సర్టిఫికెట్ జెరాక్స్ కాపీలు మరియు పాస్పోర్ట్ సైజ్ ఫోటో ను పట్టుకొని ఇంటర్వ్యూ కు రావలయును. రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబరులు 70132 93316, 90327 72661, 99630 69332, 70137 87725, 99267 17999, అర్హులైన అభ్యర్థులు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు

అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కాలేజీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో రీసెంట్ ట్రెండ్స్‌పై వర్క్ షాప్

విశాలాంధ్ర -గరివిడి : స్థానిక గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కాలేజీలో సోమవారం మెకానికల్,ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో రీసెంట్ ట్రెండ్స్ పై డాక్టర్. సి.హెచ్.శేఖర్ గారు,అసోసియేటివ్ ప్రొఫెసర్ రాజాం వారిచే వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ గారు మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకోరావాలని ఉద్దేశంతో "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ 2025 సంవత్సరం" అనే నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా %రా×జుజు% వారు కూడా అన్ని సాంకేతిక విద్యాసంస్థల్లో కూడా దీనిని అమలు చేయాలని తెలిపారు.ఈ వర్క్ షాప్ లో సాంకేతిక రంగంలో వివిధ సాంకేతిక నైపుణ్యాలను ఎలా మెరుగుపరచుకోవాలో నేర్పించారు.మరియు ఈ సందర్భంగా డాక్టర్ సిహెచ్ శేఖర్ గారు మాట్లాడుతూ విద్య,వ్యాపార,వాణిజ్య,వైద్య మరియు బ్యాంకింగ్ తదితర రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.మరియు ప్రస్తుత రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిశ్రమలు ఎక్కువగా నెలకొల్పబడుతున్నాయి కావున విద్యార్థులు వాటికి అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవాలని తెలుపుతూ ఏఐ అనేది అన్ని విభాగాల విద్యార్థులకు చక్కటి అవకాశాలను ఇవ్వడమే కాకుండా వారి ఆలోచనలకు రూపకల్పన చేయడంలో దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బి.వెంకటరమణ,ఏఓ జి.అనిల్ కుమార్,వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు,విద్యార్థుల,తదితరులు పాల్గొన్నారు.

పీఎం సూర్యగర్ పథకానికి లబ్ధిదారులు ఎంపికకు రిజిస్ట్రేషన్ వేగవంతం చేయండి

మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర - బొబ్బిలి : మున్సిపాలిటీ పరిధిలో నున్న మెప్మా రిసోర్స్ పర్సన్ లతో మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి నెల 3 వ శనివారం నాడు నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 15వ తేదీన ఇంటింటికీ తిరిగి తడి చెత్త, పొడి చెత్తలను వేరుచేసి మున్సిపల్ వాహనానికి అందించాలని ప్రజలను చైతన్య పరచాలని, అందులో భాగంగా రేపు ఉదయం నుంచి ప్రతి సచివాలయం పరిధిలో శానిటేషన్ సెక్రటరీలు, ఆర్పీ లందరూ బృందాలుగా ఏర్పడి ప్రచారం చేయాలని కోరారు. పీ.ఎం. సూర్యఘర్ పథకంలో భాగంగా కనీస 100 అడుగుల విస్తీర్ణం కలిగిన స్లాబ్ ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ యూనిట్లను నెలకొల్పి విద్యుత్ ఆదా చేయవచ్చునని అందుకు ప్రతి ఆర్పీ 10 మందికి తక్కువ కాకుండా రిజిస్ట్రేషన్ చేయించాలి, వీరికి ప్రభుత్వ సబ్సిడీతో పాటు బ్యాంకుల నుండి ఋణ సదుపాయం గలదని చెప్పారు. ఈ సదవకాశాన్ని అందరూ వినియోగించేందుకు ఆర్పీ లందరూ ముందుగా రిజిస్ట్రేషన్ చేయించాలని లో ఆదేశించారు. ఈ సమావేశంలో టివిఆర్ఓ జగన్మోహన రావు, సిఎం ఎం యు లలిత, శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీ, శానిటేషన్ సెక్రెటరీలు, సీఓలు లు, ఆర్పీలు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకొని వ్యక్తి మృతి



విశాలాంధ్ర - పూసపాటిరేగ : మండలం లో గోవిందాపురం గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఇంటిలో ఉరివేసుకొని చనిపోయాడు. శనికావేశం ఇద్దరు బాలికలను అనాధలు చేసింది. స్థానికులు అందించిన వివరాలు ప్రకారం సోమవారం సాయం కాలం 4 గంటలకు బావిసెట్టి వెంకట్రావు, సెటికం కృష్ణారావు లు రోడ్డు పైన వెళ్తూ ఇంటి అరుగు పై కూర్చునే అలవాటుతో అక్కడ కూర్చొని లోపల టివి ఆన్ లో ఉన్నట్టు సౌండ్ వస్తుంది.ఎవరు పలకటం లేదని దగ్గరకు వెళ్లి ఎంత పిలిచిన పలకక పోవడంతో తలుపును గట్టిగా తోచి చూడగా పల్లం శెట్టి శంకర్రావు.(41) తండ్రి రామారావు.ఇంటి సీలింగ్ హుక్కుకి ఉరివేసుకొని చనిపోయి కనిపించాడు. దానితో వెంటనే వెంకట్రావు పోలీసులకు సమాచార అందించారు. ఏ.ఎస్ఐ సురేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని పంచనామా నిమిత్తం సుందర పేట హాస్పిటల్ కి తరలించారు. మృతుడికి భార్య రాధ 7 సంవత్సరాల క్రితం ఇదేవిధంగా ఉరివేసుకొని చనిపోయింది.ఇద్దరు బాలికల్లో ఒకరు దుర్గాభవాని,అంజలి ప్రభుత్వ స్కూల్.జూనియర్ కాలేజీలో చదువుతున్నారు.

కోళ్ల కుటుంబాన్ని పరామర్శ

విశాలాంధ్ర - సంతకవిటి/రాజాం : రాజాం నియోజకవర్గం సంతకవిటి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ కోళ్ల అప్పల నాయుడు తండ్రి కోళ్ల సూర్యనారాయణ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని మామిడిపల్లిలో వారి ఇంటికి వెళ్ళి వారిని పరామర్శించిన రాజాం నియోజకవర్గ వైఎస్ ఆర్సీపీ ఇంచార్జి డా. తలే.రాజేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిరిపురపు.జగన్మోహన్ రావు, వంగర ఎంపీపీ ఉత్తరావిల్లి.సురేష్ ముఖర్జీ, రాజాం మండల రూరల్ కన్వీనర్ లావేటి.రాజగోపాల్ నాయుడు, రాజాం జడ్పీటీసీ బండి.నరసింహులు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యలకల.వాసు నాయుడు, లావేటి.రమణ నాయుడు, ఆబోతుల.వాసు, సర్పంచ్లు పొగిరి.లెనిన్ బాబు, పప్పల.గణపతి రావు, బొక్కేల.వెంకట అప్పల నాయుడు, బురాడ.వెంకట రావు, కెంబూరు.వెంకట అప్పలనాయుడు, బొత్స.ప్రవీణ్, జిల్లా ఐటి వింగ్ అధ్యక్షులు గంధవరపు.హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

అగ్గి ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర - గుర్ల : మండలంలో గవిడిపేట గ్రామంలో ఉన్న మందుగుండా కంపెనీలో సోమవారం అగ్గి ప్రమాదం జరిగింది ఈ అగ్గి ప్రమాదం ఒత్తులు ఎండ పెడుతుండగా ఎక్కువ ఎండ తీవ్రతో మంటలు చెలరేగడంతో ముగ్గురికి గాయా లయ్యాయి వారిలో సుబ్రమణ్యం, రమణ, సూర్య నారాయణ విజయనగరం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

148 కేజీల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర - రామభద్రపురం : ఒడిస్సా నుంచి ఆంధ్రకు అక్రమంగా తరలిస్తున్న 148 కేజీలు గంజాయిని బొబ్బిలి రూరల్ నారాయణరావు ఎస్సై వెలమల ప్రసాదులు చాకచక్యంగా స్పందించి డస్టర్ కారును పట్టుకున్నారు. వాహనాల తనిఖీల్లో భాగంగా సోమవారం ఉదయం కొట్టక్కి చెక్పోస్ట్ వద్ద తెల్లవారుజామున ఉదయం 3 గంటల ప్రాంతంలో పోలీసులు వాహనాలు తనిఖీలు చేపడుతున్నారు. ఈ క్రమంలో ఏపీ 28 రిజిస్ట్రేషన్ నెంబర్ తో ఉన్న డస్టర్ కారు స్పీడ్ గా వచ్చి చెక్పోస్ట్ ముందు ఎడమవైపు ఉన్న సంత తోట వైపు వెళ్ళింది.. ఈ విషయాన్ని గమనించిన పోలీసులు కారును వెంబడించారు. గంజాయి స్మగ్లర్లకు చీకటిలో రూట్ తెలియకపోవడంతో సం తోటలో ఉన్న దుర్గమ్మ తల్లి గుడి వద్ద కారును ఆపివేసి పరారయ్యారు. కారుని తనిఖీ చేయగా 74 ప్యాకెట్లలో గంజాయి ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. పరారైన స్మగ్లర్ల కొరకు గాలింపు చర్యలు చేపడుతున్నామని సిఐ తెలిపారు. పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని అన్నారు.

మూడు మాసాల్లో పోక్సో కేసులో నిందితుడికి శిక్ష ఖరారు

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా పూసపాటిరేగ పోలీసు స్టేషన్లో నవంబరు 2024లో నమోదైన పోక్సో కేసులోనిందితుడు పూసపాటిరేగ మండలం పెద పతివాడ గ్రామానికి చెందిన మైనపు హరీష్ (19 సం.లు) కు పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి 7సం.ల కఠిన కారాగార శిక్ష మరియు రూ.3,000/- లు జరిమానా విధిస్తూజనవరి 10న తీర్పు వెల్లడించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ తెలిపారు.వివరాల్లోకి వెళ్ళితే జిల్లా పూసపాటిరేగ మండలం పెద పతివాడ గ్రామానికి చెందిన మైనపుహరీష్ (19 సం.లు) అదే గ్రామానికి చెందిన 5సం. ల మైనరు బాలికపై 2024 నవంబరు 11న లైంగిక దాడికి పాల్పడినట్లుగా మైనరు బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పూసపాటిరేగ ఎస్ఐ ఐ.దుర్గా ప్రసాద్ కేసు నమోదు చేసి,దర్యాప్తు చేపట్టారన్నారు. ఈ కేసులో నిందితుడిని ఎస్ఐ దుర్గా ప్రసాద్ అరెస్టు చేసి, కేవలం 17 రోజుల వ్యవధిలోనే అభియోగ పత్రంను న్యాయ స్థానంలో దాఖలు చేసి, నిందితుడు జైలు నుండి విడుదల కాకుండానే, ప్రాసిక్యూషను పూర్తయ్యే విధంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో భోగాపురం రూరల్ సిఐ జి. రామకృష్ణ, ఎస్ఐ ఐ.దుర్గా ప్రసాద్ చర్యలు చేపట్టారన్నారు. విచారణలో నిందితుడు మైనపు హరీష్ పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి నిందితుడికి 7సం.లు కఠిన కారాగారం, రూ.3,000/-ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని తెలిపారు. నిందితుడు గతంలో ఇదే తరహా నేరంకు 2023లో కూడా పాల్పడ్డారని, సదరు కేసు న్యాయస్థానంలో ఇంకనూ విచారణలో ఉన్నట్లుగా తెలిపారు. నిందితుడి నేర ప్రవృత్తిని దృష్టిలో పెట్టుకొని, త్వరితగతిన ప్రాసిక్యూషను పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టామన్నారు. నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు మెట్ట ఖజానారావు వాదనలు వినిపించగా, భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, పూసపాటిరేగ ఎస్ఐ ఐ.దుర్గా ప్రసాద్ పర్యవేక్షణలో కోర్టు హెడ్ కానిస్టేబుల్ ఎన్.రామ నివాస్, సి.ఎం.ఎస్. హెడ్ కానిస్టేబులు సిహెచ్.రామకృష్ణ సాక్షులను కోర్టులో హాజరుపర్చారన్నారు. పోక్సో కేసులో త్వరితగతిన నిందితులకి శిక్షపడే విధంగా వ్యవహరించిన దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

12వ రాష్ట్ర స్థాయి అంతర వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలల క్రీడా సాంస్కృతిక పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - గరివిడి : గరివిడి పశువైద్య కళాశాలలో 12వ రాష్ట్ర స్థాయి అంతర వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలల క్రీడా సాంస్కృతిక పోటీలు 10-02-2025 న అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఉప కులపతి డా. జె. వి. రమణ విచ్చేసారు. గౌరవ అతిథులుగా శ్రీ. యమ్. యస్.యస్. శర్మ, %ఖీరాజూ=% చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు డా. వి. సన్యాసిరావు, అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఉప కులపతి, డా. జె. వి. రమణ మాట్లాడుతూ ఈ క్రీడా సాంస్కృతిక పోటీలు నిర్వహణకు గరివిడి పశువైద్య కళాశాల యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడా కార్యక్రమాల కొరకు చేసిన ఏర్పాట్లను ఉద్దేశ్యించి మాట్లాడుతూ కళాశాల అసోసియేట్ డీన్ డా. మక్కెన శ్రీను కు అభినందనలు తెలియజేశారు. గౌరవ అతిథి శ్రీ. యమ్. యస్.యస్. శర్మ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనటం అభినందనీయమన్నారు. అలాగే విధ్యార్థులు జంతువుల పట్ల ఆదరాభిమానాలు కలిగి ఉండాలని సూచించారు. గౌరవ అతిథి డా. వి. సన్యాసిరావు మాట్లాడుతూ క్రీడల ద్వారా విధ్యార్థులు శారీరకంగా మరియు మానసికంగా ధృఢంగా తయారవుతారని అన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డా మక్కెన శ్రీను మాట్లాడుతూ ఈ 12వ రాష్ట్ర స్థాయి అంతర పాలిటెక్నిక్ కళాశాలల క్రీడా సాంస్కృతిక పోటీలు నిర్వహించేందుకు గరివిడి పశువైద్య కళాశాలకు అవకాశం కల్పించిన ఉప కులపతి శ్రీ జె. వి. రమణ గారికి మరియు శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం యాజమాన్యానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ క్రీడా సాంస్కృతిక పోటీల కన్వీనర్, గరివిడి పశువైద్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రవి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలల యాజమాన్యాలకు, ఈ క్రీడలను దిగ్విజయంగా నిర్వహించేందుకు తమ సహాయ సహకారాలు అందిస్తున్న గరివిడి పశువైద్య కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా ముగిసిన ఖాదర్ బాబా సుగంధ మహోత్సవాలు

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : సూఫీ సెహన్షా హజరత్ సయ్యద్ ఖాదర్ వలీ బాబా 66వ ఉరుసు మహోత్సవాలు సోమవారం దర్గాలో జరిగిన సలామ్, ఖుల్ షరీఫ్ తో ముగిశాయి. మూడు రోజుల పాటు ఘనంగా జరిగిన ఈ సుగంధ ఉత్సవాల్లో దేశ నలుమూలల నుంచి అశేష సంఖ్యలో విచ్చేసిన భక్తులు ఖాదర్ బాబా దర్గాలో సుగంధ, చాదర్ సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. సూఫీ పరంపర మహనీయులను స్మరించుకుంటూ విశ్వ శాంతి కోసం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనేక మంది ప్రముఖులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఖాదర్ బాబా దర్గా, దర్బార్ షరీఫ్ కు విచ్చేసి బాబాకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవాల్లో ఎక్కడా ఎటువంటి అవంచనీయ ఘటనలు తలెత్తకుండా జాతీయ సమైక్యతకు అద్దం పట్టేలా నిర్వహించడంలో ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లి డాక్టర్ ముహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి సఫలీకృతులయ్యారు. హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా వారి ప్రేమిక, శిష్య బృందం అహర్నిశలు శ్రమించి భక్తులకు అవసరమైన సేవలను అందించారు. మూడు రోజుల పాటు నిర్విఘ్నంగా నిర్వహించిన భారీ లంగర్ ఖానాలో లక్షల మంది భక్తులకు దివ్య అన్న ప్రసాదాన్ని అందించారు. సూఫీ పీఠాధిపతి హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా వారి అధ్యాత్మిక వారసుడు, సజ్జాద నషీన్ ముహమ్మద్ ఖాజా మోహియుద్దీన్ షా ఖాదరి విశ్వ శాంతిని కాంక్షిస్తూ, ప్రేమ తత్వాన్ని ప్రభోదిస్తూ భక్తులకు తమ సందేశాన్ని అందించారు. స్థానిక అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, ప్రెస్ అండ్ మీడియా ఉత్సవాలకు తమ సహకారాన్ని అందించారని దర్గా దర్బార్ ధర్మకర్త ఖలీల్ బాబు తెలిపారు. అందరి సమష్టి కృషితో బాబా వారి ఉరుస్ విజయవంతమైందని పేర్కొన్న ఆయన అందరికీ అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

సాహితీరంగంలో పీబీవీ శ్రీరామమూర్తిది ప్రత్యేక శైలి

ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు

విశాలాంధ్ర - విజయనగరం : ప్రముఖ కథా రచయిత పిబివి శ్రీరామమూర్తి మృతి పట్ల రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు సంతాపం తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలిపారు. విజయనగరం పట్టణంలోని శ్రీరామమూర్తి గృహానికి సోమవారం కమీషన్ చైర్మన్ డివిజి.శంకరరావు వెళ్లి శ్రీరామమూర్తి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరామమూర్తి తో వున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.సాహితీరంగంలో శ్రీరామమూర్తి ప్రత్యేకమైన ముద్ర వేసారన్నారు. 1969 కృష్ణా పత్రికలో 'పాపం శైలజ' కథతో శ్రీరామ్మూర్తి సాహిత్య ప్రస్థానం ప్రారంభమైందనీ, మూడువందలకు పైగా కథలు, ఆరు నవలలు ఆయన రాసారని తెలిపారు. విజయనగర సాహితీ రంగంలో శ్రీరామమూర్తి లేనిలోటు తీర్చలేనిదని డివిజి శంకరరావు అన్నారు.

అరసం నివాళి : సాహితీ రంగంలో పివిబి శ్రీరామమూర్తి తనదైన ముద్ర వేసారని, ఆయన లేని లోటు సాహితీ రంగంలో తీర్చలేనిదని అభ్యదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు జిఎస్‌చలం, ప్రధాన కార్యదర్శి రత్నాల బాలకృష్ణ అన్నారు. శ్రీరామమూర్తి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామన్నారు. ఆయన మృతిపట్ల అరసం తరుపన సంతాపం వ్యక్తం చేసారు.

ఖాదర్ వలీ బాబా సుగంధ మహోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర - బొబ్బిలి : జగత్తంత కీర్తిని సొంతం చేసుకుని, ఆధ్యాత్మిక చక్రవర్తిగా అలరారుతున్న ఖాదర్ బాబా సాక్షాత్తు దైవ స్వరూపడని ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) శ్లాఘించారు. విజయనగరంలోని బాబా మెట్ట ప్రాంతంలో వేంచేసియున్న ఖాదర్ వలీ బాబా సుగంధ మహోత్సవాలలోలి భాగంగా బాబా వారి పవిత్ర స్థలాన్ని సందర్శించారు. దర్బార్ పీఠాధిపతి సజ్జదా నషీన్ మహమ్మద్ ఖాజా,మొహియుద్దీన్ షరాఫ్ షా తాజ్ ఖాదరి బాబా, విజయనగరం దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లి డాక్టర్ ఎండి ఖలీలుల్లా షరీఫ్ తాజ్ ఖాదిరి బాబు తదితరులు బేబీ నాయనను ముస్లిం సంప్రదాయంలో ఘనంగా స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు, ప్రార్థనలతో బాబా మందిరం వద్దకు తోడ్కొని వెళ్లారు..అక్కడ ఖాదర్ బాబా నడయాడిన నేలను స్పృశిస్తూ అలౌకిక ఆనందాన్ని పొందారు. అనంతరం వేలాదిమంది భక్తులకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని బేబీ నాయన ప్రారంభించారు. అలాగే బాబా ప్రసాదాన్ని పీఠాధిపతులతో కలిసి ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా బేబీ నాయుడు మాట్లాడుతూ సూఫీ సెహన్షా గా ఖాదర్ బాబా జగద్విదితమని అన్నారు. వారి యొక్క ప్రబోధాలు అన్ని వర్గాల ప్రజలకు ఆదరించే విధంగా ఉండడం వల్ల ఆధ్యాత్మిక చక్రవర్తిగా ఆయనను ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిపిందని అన్నారు. ఖాదర్ బాబా స్వీయ స్పర్శ తోనే అనేక రోగాలు మటుమాయం అయ్యేవని ఆనాడు ప్రతితిగా ఉండేదని అన్నారు. సూఫీ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైన ప్రసంగ పాఠవాలతో ప్రజలందరూ సమానమేనని భావించే విధంగా సంపూర్ణ చైతన్యాన్ని కలిగించిన వ్యక్తని అన్నారు. సాక్షాత్తు నడయాడే భగవత్ స్వరూపనిగా ఖాదర్ బాబా ఆశయాలను చీమలపాడు బాబా కొనసాగిస్తూ వచ్చారన్నారు. ప్రస్తుతం వారి యొక్క ఆకాంక్షలకు అనుగుణంగా దర్బార్ పీఠాధిపతులు కొనసాగించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బాబా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసిన ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి

విశాలాంధ్ర - వేపాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని సోమవారం అమరావతి రాజధాని సచివాలయంలో మర్యాద పూర్వకంగా శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో గల పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అందులో భాగంగా కొత్తవలస ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు, ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ అదనపు తరగతుల నిర్మాణం కొరకు నిధులు మంజూరు, ముఖ్యమంత్రి సహాయ నిదులు కేటాయించ వలసిందిగా కోరుతూ వినతిపత్రాలను సమర్పించారు.వీటిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిధులు మంజూరు అయ్యేలా చూస్తానని అన్నారని అన్నారు.